ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
గురువారం | 24 ఏప్రిల్, 2025 | పేజీలు : 06

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఎస్‌వి మోడల్ స్కూల్ విద్యార్థి ప్రతిభ



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: పట్టణంలోని వాసవీనగర్‌లో గల ఎస్‌వీ మోడల్ స్కూల్‌లో నర్సరీ నుంచి పదవ తరగతి వరకు చదివిన విద్యార్థి కుమ్మరి వంశీ మంగళవారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాల్లో 992 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బుధవారం తన కార్యాలయంలో విద్యార్థి వంశీని శాలువాతో సన్మానించి స్వీట్ తినిపించి అభినందించారు. వంశీ ఇంకా చదువులో రాణించాని, ఇట్టి విజయానికి సహకరించిన పాఠశాల బృందానికి, తల్లిదండ్రులకు అభినందలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఓరుగంటి శ్యాంసుందర్, మాశెట్టి శ్రీనివాస్, ఓరుగంటి విశాలాక్షి, నాగలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి ఇందిరమ్మ బ్రాండ్

### రైతన్నల సంక్షేమమే ధ్యేయంగా భూ భారతి చట్టం రూపకల్పన
### రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




ప్రజాపక్షం/నూతనకల్: భూ భారతి ఇందిరమ్మ బ్రాండ్ అని రైతన్నల సంక్షేమమే ధ్యేయంగా మేధావులు, రెవెన్యూ నిపుణులు, ప్రజల సూచనలతో భూ భారతి చట్టం రూపొందించడం జరిగిందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో భూ భారతి చట్టం2025పై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్, తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల దీవెనలతో ఏర్పడిన ఇందిరమ్మ ప్రజాప్రభుత్వం పేదల భూములకు భద్రత కల్పించేలా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి రోజున సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా భూ భారతి చట్టం ప్రారంభించినట్లు తెలిపారు. ధరణి చట్టం నాలుగు గోడల మధ్య నలుగురు వ్యక్తులు స్వార్థం కోసం పేదల భూములను కొల్లగొట్టేందుకు రూపొందించిన చట్టమన్నారు. ఇలాంటి చట్టం ఎక్కడ లేదని ప్రజల మధ్యకు వెళ్తే చిన్న చిన్న సమస్యలు కూడా అధికారులు పరిష్కరించేలా అధికారం లేకుండా తహసీల్దార్ అడిగితే కోర్టుకు వెళ్లి పరిష్కరించుకొండి అని చెప్పడం జరిగిందన్నారు. రైతుల ఇబ్బందులను తెలుసుకొని తాము వారి కష్టాలను కడతేర్చేందుకు ధరణిని బంగాళఖాతంలో పడేసి కోదండరాంరెడ్డి ఆధ్వర్యంలో కమిటీని వేసి పెండింగ్‌లో ఉన్న 2.46లక్షల దరఖాస్తులతో పాటు నేటి వరకు 3.5లక్షల దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని చెప్పారు. ఈ కమిటీ 15నెలల 18 రాష్ట్రాల్లో తిరిగి మంచి రెవెన్యూ అంశాలను స్వీకరించి ప్రజల అభిప్రాయాలు, రెవెన్యూ అధికారులు, నిపుణుల ద్వారా అభిప్రాయ సేకరణ చేసి రైతుల సంక్షేమమే ధ్యేయంగా చట్టాన్ని రూపొందించినట్లు తెలిపారు. ధరణి 2020 చట్టం గత ప్రభుత్వం తీసుకువచ్చిన రూల్స్ రెగ్యులేషన్ లేకుండా అమలు చేయడం జరిగిందన్నారు. సాదాబైనామా 2020 అక్టోబర్‌లో దరఖాస్తు చేసుకున్న నేటికి పరిష్కారం కాలేదన్నారు. భూ భారతి చట్టం 2025లో 90రోజుల్లోనే భూ సమస్యలు పరిష్కరించేలా ఆర్‌డిఓ, కలెక్టర్ స్థాయిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద దీన్ని అమలు చేయడం జరిగిందన్నారు. జూన్ 2 నుండి త హసీల్దార్లు గ్రామాలకు వెళ్లి భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారన్నారు. రాష్ట్రంలో 9.26లక్షల సాదాబైనామా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, మిస్సింగ్ సర్వే నెంబర్లలాంటివి ఇందులో ఎక్కువగా ఉన్నాయన్నారు. మండలంలోని జెన్నారెడ్డి కుటుంబానికి చెందిన భూములను కొనుగోలు చేసిన రైతుల సమస్యలను మూడు రోజుల్లో సిసిఎల్‌వి, ప్రిన్సిపల్ సెక్రటరి, కలెక్టర్ నేరుగా కూర్చోని సమస్యను పరిష్కరించేలా నిర్ణయం తీసుకొని న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. తాళ్ళసింగారం గ్రామానికి చెందిన గుగులోతు రాములుకు 3.12 ఎకరాల భూమి, కేతావత్ మల్లయ్యకు 1.20 ఎకరాల భూములను క్రమబద్ధీకరణకు గత పదేళ్ళుగా అధికారుల చుట్టు తిరుగుతున్న పరిష్కరించలేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే సూరారపు నర్సయ్య 0.20 ఎకరాలకు పాస్ బుక్కు ఇవ్వాలని కోరగా వీటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లలో నియోజకవర్గానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్హులైన వారందరికి ఇండ్లు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి నర్సింహ, అదనపు కలెక్టర్ రాంబాబు, ఆర్‌డిఓ వేణుమాధవరావు, తహసీల్దార్ శ్రీనివాస్, శ్యాంసుందర్ రెడ్డి, అమీన్ సింగ్, బ్రహ్మయ్య, హరిచంద్రప్రసాద్, ఎంపిడిఓ సునీత, ఎఎంసి చైర్మన్ గిరిధర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ జయసుధా సుధాకర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# సాదా బైనామాలకు శాశ్వత పరిష్కారం

### నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



ప్రజాపక్షం/ నార్కట్‌పల్లి : భూములకు సంబంధించి చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.బుధవారం ఆమె నార్కట్ పల్లి మండల కేంద్రం లో భూ భారతి 2025 చట్టం పై నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ధరణిలో ఉన్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం వాటి పరిష్కారం దిశగా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా రైతుల భూములకు సంబంధించిన సవరణలకు అవకాశం ఉందని, అంతేగాక ప్రతి సంవత్సరం భూముల రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే కింది స్థాయిలో తప్పులు జరిగినా లేదా అన్యాయం జరిగిన పై స్థాయికి అప్పీల్ కి వెళ్లేందుకు భూ భారతిలో అవకాశం కల్పించబడిందని, ధరణి ఉన్న సమయంలో కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని తెలిపారు . మోకాపై ఉన్న రైతులకు హక్కులు ఉండాలన్నది భూ భారతి ముఖ్య ఉద్దేశం అని చెప్పారు. భూ భారతి లో 99 శాతం భూ సమస్యలు తహసిల్దార్ వద్దనే పరిష్కరించబడతాయన్నారు. అంతేకాక వారి భూములను జియో ట్యాగింగ్ చేయడం జరుగుతుందని, అందులో హద్దులు నిర్ణయిస్తూ మ్యాప్ తో సహా వివరాలన్నింటిని ఆన్లైన్ లో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రైతు మోకా మీద ఉండి, భూధార్ ఐడి కార్డు ఉంటే రైతుల భూములకు ఎలాంటి డోకా లేదని తెలిపారు.భూ భారతి లో రికార్డులు సైతం సవరించేందుకు అవకాశం ఉందని తెలిపారు. జూన్ 2 నుండి భూ భారతి పోర్టల్ పూర్తిస్థాయిలో అమలులోకి వస్తుందని ఆమె చెప్పారు. సాదా బైనామాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చేసే అవకాశం ఈ చట్టంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఆర్‌డిఓ వై. అశోక్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ వెంకటేశ్వర్లు ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి సదస్సుకు ఎమ్మెల్సీ సత్యం రాక



ప్రజాపక్షం/మునుగోడు: తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి పై రైతులకు అవగాహన కల్పించేందుకు గురువారం మునుగోడు మండల కేంద్రంలో ఉదయం 9 గంటలకు మనీ గార్డెన్‌లో అవగాహన సదస్సు చేశామని తహసిల్దార్ ఎం నరేందర్ తెలిపారు. సదస్సుకు ముఖ్య అతిథులుగా ఎం ఎల్‌సి నెలికంటి సత్యం, ఎంఎల్ఎ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి హాజరవుతున్నారని ఈ కార్యక్రమానికి రైతు లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఉగ్రవాదులను అంతమొందించాలి

ప్రజాపక్షం/డిండి : కాశ్మీర్‌లోని పహాల్గంలో విచక్షణారహితంగా పర్యాటకులపై బుల్లెట్లతో దాడులు చేసిన పాకిస్తాన్ ప్రేరేపిత లస్కరే తోయిబా ఉగ్రవాదులను అంతమొందించాలని విద్యార్థి ఉద్యమ నాయకుడు, సామాజిక సేవకుడు, ప్రముఖ జర్నలిస్టు దర్శనం విష్ణు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రదాడిలో మరణించిన వారికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు. గాయపడిన వారికి ఆధునాతన వైద్యం అందించి త్వరగా కోలుకునేలా చూడాలని అన్నారు. మృతి చెందిన భారత పౌరుల కుటుంబాలకు దర్శనం విష్ణు ప్రగాఢ సానుభూతిని, సంతాపం వ్యక్తం చేశారు.

## పిల్లల పట్ల జాగ్రత్త వహించాలి



ప్రజాపక్షం/గుండాల: పాఠశాలలకు వేసవి సెలవుల దృష్ట్యా తమ పిల్లలకు వారి తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని గుండాల ఎస్ఐ జి. సైదులు తెలిపారు. బుధవారం ఆయన బస్టాండ్ చౌరస్తాలో చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ వేసవి సెలవులను దృష్టిలో ఉంచుకొని పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని పిల్లలను చెరువుల వద్దకు ఈతకు పంపవద్దని, పిల్లలకు బైక్‌లు ఇవ్వవద్దని, ఎండలు ముదిరిన తరుణంలో ఇంట్లోనే ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు పిల్లలను పరిశీలిస్తూ ఉంటూ వారికి వేసవి సెలవులలో సమ్మర్ క్యాంపులు వంటి కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బిల్డర్స్ అసోసియేషన్ సేవలు అభినందనీయం

ప్రజాపక్షం/చివ్వెంల: సూర్యాపేట బిల్డర్స్ అసోసియేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని చివ్వెంల ఎస్ఐ మహేష్ అన్నారు. బుధవారం సూర్యాపేట బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్‌కు వాటర్ డిస్పెన్సర్‌ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కోడిదల భిక్షపతి, నల్లగుంట్ల సందీప్, వరిపల్లి లక్ష్మయ్య, తూము నారాయణ, వెంకన్న, ప్రతాప్, లింగారెడ్డి, ఉపేందర్ రసెడ్డి, చారి, మహేష్ పాల్గొన్నారు.





## పాకిస్తాన్ జెండా దగ్ధం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : కాశ్మీర్‌లో మంగళ వారం జరిగిన ఉగ్ర దాడిని ఖండిస్తూ బుధవారం పోచంపల్లి పట్టణంలో భారతీయ జనత పార్టీ పట్టణ అధ్యక్షుడు డబ్బీకర్ సహేష్ ఆధ్వర్యంలో పాకిస్తాన్ జండాలు దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మేకల చొక్కా రెడ్డి, రచ్చ సత్యనారాయణ, తండ రమేష్, వంగూరి రాజు, చేరాల లింగయ్య, గోలనుకొండ ప్రభాకర్, బైరు వెంకటేష్, చీటుకుల అంబదాస్, కొండ నరేందర్, చెరుకు రాజు, నవీన్, వగూరి సిద్దు, మూత పురం రవి, బడుగు శ్రీకాంత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభను జయప్రదం చేయాలి

**ప్రజాపక్షం/చండూరుః** బిఆర్ఎస్ పార్టీ 27వ రజతో త్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ లో జరుగనున్న బహిరంగ సభలో లక్షలాదిగా తరలివచ్చి సభను జయ ప్రదం చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇరిగి రామకృష్ణ అన్నారు. తెలంగాణకు కెసిఆర్ శ్రీరామరక్ష అని ,తెలంగాణ ప్రజలు కెసిఆర్‌ను మళ్లి ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని అన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే రైతులు సంతో షంగా ఉన్నారని అన్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు.

## నేడు భూ భారతి చట్టంపై అవగాహన

**ప్రజాపక్షం/చండూరుః** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గంలోని చండూరు మండలంలో నేడు భూ భారతి చట్టం 2025పై అవగాహన సదస్సును నిర్వహింస్తున్నట్లు చండూరు తహసీల్దార్ దశరథ ఓ ప్రకటనలో తెలిపారు. చండూరు మండల కేంద్రంలోని భవాని ఫంక్షన్ హాల్‌లో ఉదయం 11 గంటలకు నిర్వ హించనున్న ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎంఎ లసి నెల్లికంటి సత్యం , స్థానిక ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి , కలెక్టర్ ఇలా త్రిపాఠి ,జాయింట్ కలె క్టర్, అడిషనల్ కలెక్టర్ , ఆర్డీఓ శ్రీదేవి పాల్గొననున్నా రని తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు , రైతులు పాల్గొనాలని తహసీల్ధార్ విజ్ఞప్తి చేశారు.

## నేడు భూభారతి చట్టంపై రైతులకు సమగ్ర అవగాహన

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభా రతి చట్టంపై రైతులకు సమగ్రమైన లోతైన అవగాహన సదస్సు పట్టణ కేంద్రంలో నిర్వహించనున్నట్లు ఇన్చార్జి తహసిల్దారు నాగేశ్వరరావు రెవెన్యూ ఇన్స్పెక్టర్ గుత్తా వెంకట్ రెడ్డి బుధవారం సంయుక్త ప్రకటనలో తెలి పారు. స్థానిక పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నేటి ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు జరగనున్న సదస్సుకు పోచంపల్లి మండల జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతులు భూ యజమా నులు తమ సమస్యల పరిష్కారానికై అవగాహన సద స్సులో అందరూ పాల్గొనాల్సిందిగా కోరారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరుకానున్నారు. అనం తరం ఎమ్మెల్యే లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి , ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేస్తారు. ఇంద్రి యాల గ్రామంలో తెల్ల రేషన్ కార్డు లబ్దిదారుల ఇంట్లో సన్న బియ్యం అన్నంతో భోజనం చేస్తారు. ఈ కార్యక్ర మంలో పార్టీలకతీతంగా పాల్గొని భూ సమస్యలకు పరి ష్కారాలు పొందవలసిందిగా కోరారు.

## రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడం అభినందనీయం



**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ పట్టణంలోని ఎన్ఆర్ ఎస్ ఐఐటి మెడికల్ అకాడమి కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడం అభినందనీ యమని టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మి నారాయ ణరెడ్డి అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని వారి నివాసంలో ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించిన అమృత సుధా వర్షిణి, నాగ ముఖేష్ విద్యార్థులను ఘనంగా సన్మానించారు. కోదాడలో ఎన్ఆర్ఎస్ కళాశాల వారు స్థాపించిన తక్కువ కాలంలోనే పట్టణ, గ్రామీణ ప్రాంత విద్యార్థు లకు అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందించి విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాటలు వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కాంపాటి శ్రీను, క ళాశాల కరస్పాండెంట్ వేణుగోపాలరావు, అకాడమిక్ డైరెక్టర్ రామయ్య, వైస్ ప్రిన్సిపాల్ వెంక టరమణ తదితరులు పాల్గొన్నారు.

## మేడేను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/మునగాల:** మే1వ తేదీన జరిగే మేడే కార్యక్రమంను, మే 20న జరిగే దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని బిఆర్‌టియు రాష్ట్ర ఉపాధ్య క్షులు సిలివేరు ప్రభాకర్, జిల్లా అధ్యక్షులు వెంపటి గురూజీ అన్నారు. బుధవారం మునగాల రైస్‌మిల్లు హమాలీ కార్మికుల సమావేశంలో కార్మికులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడేన రైస్ ఇండస్ట్రీస్ వద్ద,అన్ని సంస్థల అడ్డాల వద్ద కార్మికులు మేడేను జరపుకోని విజయవంతం చేయాలన్నారు. కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని, ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో పరిశ్రమ యాజమాన్యంకు అనుకూలంగా 4 లేబర్ కోడ్స్‌ను కుదించి కార్మికుల హక్కులను కాల రాస్తున్న బిజేపి ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ మే 20న అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయ కులు అరెంపుల వెంకటాద్రి, సంఘ హమాలీ కార్మి కులు రేసు సైదులు, లొడంగి సోమయ్య, సోము, అప్పయ్య, లొడంగి సత్యం, చింతకాయల లింగయ్య, దేశగాని లింగయ్య, కొలా నర్సింగరావు, వెంకటరెడ్డి, చంద్రయ్య, దండు వీరస్వామి, మచ్చ కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడతాం



**ప్రజాపక్షం/కోదాడ (చిలు- కూరు)**: వరంగల్ జిల్లా ఎలక తుర్తిలో ఈనెల 27న జరిగే బిఆ ర్ఎస్ రజతోత్సవ సభలు దేశ చరిత్రలో చారిత్రాత్మకంగా నిలి చిపోతాయని, రజతోత్సవ సభలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడతామని కోదాడ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ కోదాడ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం చిలుకూరు మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రజతోత్సవ సభల విజయవం తానికి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో ర్యాలీలు, సభలు సమావేశాలు జరుగుతున్నాయని అన్నారు. సభలకు భారీగా స్వచ్ఛందంగా నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు తరలివస్తున్నారని అన్నారు. ఆపర భగీరథుడు కెసిఆర్ ఉపన్యాసం వినేందుకు నాయకులు, కార్యకర్తలు ఉవ్విలూరుతు న్నారని, కోదాడ నియోజకవర్గం నుండి భారీగా సభకు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటర్ స్టేట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అభినందన

**ప్రజాపక్షం/చండూరుః** పదవ తరగతి వరకు గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు చదివి మంగళవారం నాడు తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసిన ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్ష ఫలితాలలో స్టేట్ ర్యాంకులు సాధించిన విద్యా ర్థులు నడికూడ మేఘన తండ్రి నాగాచారి ఎంపిసి విభాగంలో 470 మార్కులకు గాను 467 మార్కు లతో స్టేట్ మూడవ ర్యాంక్ సాధించింది. భూతరాజు చంద్రస్మిత 466 మార్కులతో స్టేట్ నాల్గవ ర్యాంక్ సాధించగా ,పాలకూరి దృవిత 465, జక్కుల హేమ లత 465, కిరింగు నిఖిల్ 465, మురారి శెట్టి తేజ స్విని 465, కె అనూష 464 మార్కులు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాలలో 1000మా ర్కులకు గాను 980 మార్కులు సాధించి స్టేట్ ర్యాంక్‌లు సాధించిన విద్యార్థులకు కూడా బుధ వారం గాంధీజీ విద్యా సంస్థలల్లో విద్యార్థులకు శిలు వాలు కప్పి బహుమతులను అందించి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యా సంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, పులిపాటి రాధిక , ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.







## పండ్ల వ్యాపారస్తులందరూ ఐక్యంగా ఉండాలి

**ప్రజాపక్షం/కోదాడ:** పండ్ల వ్యాపారస్తులందరూ ఐక్యంగా ఉంటూ పరస్పర సహకారంతో సంఘాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఆ సంఘం అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ షేక్ షమ్మి అన్నారు. బుధ వారం కోదాడ పట్టణంలోని మార్కెట్ కమిటి కార్యాలయంలో సంఘ గౌరవ అధ్యక్షులు మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ షేక్ బషీర్‌తో కలిసి సంఘ సంక్షేమ నిధి నుండి సభ్యులకు వడ్డీలేని రుణాలను అందజేసి మాట్లాడారు. పండ్ల వ్యాపారస్తులు అధిక వడ్డీలకు తీసు కొని ఆర్థికంగా నష్టపోకుండా సంఘం అందించే రుణాలను సద్విని యోగం చేసుకోవాలన్నారు. రుణాలను సకాలంలో చెల్లించి మరింత మందికి అవకాశం కల్పించే విధంగా సంఘ సభ్యులు అందరూ సహకరించి సంఘ అభివృద్ధిలో భాగస్వాములు కావాల న్నారు. సెక్రటరీ ఇస్మాయిల్, కోశాధికారి సుభాని, జానీ, జిలానీ, సలీమా, శేషు, నర్సింహరావు, కరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిర అనాధ ఆశ్రమంలో అన్నదానం



**ప్రజాపక్షం/మునగాల:** అన్నదానం మహాపుణ్య కార్యమని, ప్రతి ఒక్కరు వృద్ధాశ్రమంలో, వికలాంగులకు అన్నదానం చేస్తే మంచి జరుగుతుందని సామాజిక ఉద్యమకారుడు వేమూరి సత్యనారా యణ అన్నారు. బుధవారం మండలంలోని ముకుందాపురం సమీ పంలోని ఇందిర ఆనాధ వృద్ధాశ్రమంలో కోదాడ పట్టణానికి చెందిన మారగాని నాగరాజుఉషారాణి దంపతుల కుమారుడు జీవన్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు అన్నదానం చేశారు. ప్రతి ఒక్కరు ఇలాంటి ఆశ్రమాలకు అన్నదానం చేసి వృద్ధులను ఆదుకున్నట్లు అవుతారన్నారు. ఈకార్యక్రమంలో అన్నదాన నిర్వా హకులు నాగరాజుఉషారాణి, గోపినాథ్, ఆశ్రమ నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ, కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి పాల్గొన్నారు.

## గుర్తింపు లేని శ్రీ చైతన్య పాఠశాలను వెంటనే మూసివేయాలి ధర్నా

**ప్రజాపక్షం/మోత్కూర్ :** ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా నడుస్తున్న శ్రీ చైతన్య పాఠశాల ముందు ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు ఉప్పుల శాంతి కుమార్, బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ స్కూల్ పేరుతో మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన శ్రీ చైతన్య పాఠశాలకు కనీసం ప్రభుత్వ గుర్తింపు లేకుండా అకాడమిక్ ఇయర్ పూర్తి చేసిన అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తు న్నారు. తప్పు చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమైనారని అన్నారు ఈరోజు ధర్నా నిర్వహిస్తున్న సందర్భంగా ఎంఈఓ కి సమాచారం ఇచ్చిన కూడా ఎంఈఓ, ధర్నా దగ్గరికి రాకపోవడమే గాక సిబ్బందిని పంపించి పైపైకి మాట్లాడినటువంటి పరిస్థితి కనప డుతుంది తక్షణమే శ్రీ చైతన్య స్కూల్‌ను రద్దు చేయాలని కూడా ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఎంఈఓ, డీఈఓలకు విజ్ఞప్తి చేస్తాం లేనియెడల ఆమరణ నిరాహార దీక్ష చేస్తానికైనా వెనకడుగు వేయబమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయ కులు చిప్పలపల్లి చరణ్, జిల్లా రాకేష్, చందు పాల్గొన్నారు.






## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. సోమవారం రాత్రి జిల్లా కేంద్రంలోని కొత్తబస్టాండ్ సమీపంలో వాహనాల తనిఖీలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఆరుగురు పట్టుపడినట్లు ఆయన తెలిపారు. వారిని బుధవారం కోర్టులో హాజరు పర్చగా ఒకరికి జైలు శిక్ష, రూ. 2వేల జరిమానా, అదేవిధంగా మరో 5మందికి రూ. 6వేల జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు వెలువరించినట్లు తెలిపారు.

## ఆర్థిక చేయుత



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పానగల్లు ఛాయా సోమేశ్వర ఆలయంలో తోటమాలిగా పనిచేస్తున్న నారాయణ యాదవ్ కుమార్తె వివాహానికి రుద్ర సేన ఆధ్వర్యంలో రూ.25వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రుద్రసేన సభ్యులు గంట్ల అనంత రెడ్డి, శ్రీనివాస్ శర్మ, గుండ గాని సోమశేఖర్ గౌడ్, నోముల వెంకటేశ్వర్లు, కాసర్ల శేఖర్ రెడ్డి, మల్లెబోయిన హరిబాబు, బిస్టు రవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు భూభారతి చట్టం 2025పై అవగాహన

**ప్రజాపక్షం/మర్రిగూడ:** భూ భారతి చట్టం 2025 సదస్సుపై నేడు ఈనెల 24న మధ్యాహ్నాము మూడు గంటల సమయంలో మర్రిగూడ లోని గుమ్మకొండ కొండల్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరుగుతుందని తహసిల్దార్ బి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ ,అదనపు కలెక్టర్ రెవెన్యూ,చండూరు ఆర్‌డిఓ పాల్గొంటారని రైతులు, అన్ని పార్టీల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## వధూవరులకు ఆశీర్వాదం

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బ్రహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఉట్ల బిక్షం కుమార్తె వివాహం బుధవారం మండల కేంద్రంలోని వాసవి గార్డెన్‌లో జరిగింది. ఈ వివాహ వేడుకలలో ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసారపు యాదగిరి గౌడ్ పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలూరి రాంరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ లింగాల బిక్షం, కృష్ణారెడ్డి, సోమన్న, మధు, వెంకటేష్, శ్రీనివాస్, అశోక్, వీరస్వామి, కృష్ణ పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యోగ గెజిటెడ్ ఉపాధ్యాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** తెలంగాణ ఉద్యోగుల గెజిటెడ్ ఉద్యోగుల హక్కుల సాధన కోసం జాయింట్ యాక్షన్ కమిటీ నిరంతరం పోరాడుతుందని కమిటీ చైర్మన్ జానిమియా అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ ఉద్యోగుల గెజిటెడ్ ఆఫిసర్స్ ఉపాధ్యాయ కార్మిక, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం నాయకులు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలన్నారు. టిజిఈజెఎసి నూతన కమిటీ చైర్మన్‌గా జానిమియా, ప్రధాన కార్యదర్శిగా భూపాల్, ఉపాధ్యక్షులుగా భూక్య పాండు నాయక్, కార్యదర్శిగా డి శ్యామ్, కార్యదర్శిగా డి స్వామి, కో చైర్మన్‌గా వీరన్న, కమిటీ సభ్యులుగా ఎన్ సోమయ్య, పి వెంకటేశ్వర్లు, ఎం సుధాకర్ రెడ్డి, జహంగీర్, గౌస్, స్వప్నలు ఎన్నికయ్యారు.



## ప్రభుత్వ పాఠశాలలతోనే ఉజ్వల భవిష్యత్తు

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు మంచి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మండల విద్యాధికారి ఆర్. నాగేశ్వర్ రావు అన్నారు. బుధవారం పాఠశాల చివరి పనిదినం రోజున 6, 7, 8, 9 తరగతుల విద్యార్థులకు ప్రగతి పత్రాలు అందజేశారు. ఈ విద్యా సంవత్సరంలో నల్గొండ జిల్లాలోనే కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అన్ని ప్రతిభా పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచిందని అన్నారు. తల్లిదండ్రులు కచ్చితంగా తమ పాఠశాలలో పిల్లలను చేర్పించి వారి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ఎస్‌బిఐ బ్రాంచ్ మేనేజర్‌తో కలిసి పాఠశాల విద్యార్థులకు ఎస్‌బిఐ జీరో ఖాతాలను అందజేశారు. అనంతరం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సినియర్ ఉపాధ్యాయుడు జనార్ధన్‌రెడ్డి, కట్టబోయిన శ్రీనివాసులు, జాన్‌నాయక్, శ్రీనివాస్‌చారి, శివప్రసాద్‌రెడ్డి, నజీరుద్దీన్, సరస్వతి, సైదానాయక్, శ్రీధర్, పద్మప్రియ, శోభారాణి, బ్యాంక్ మిత్ర అంకులమ్మ, విద్యార్థులు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.




## అసమర్థ పాలనతో రైతులను ఇబ్బందులు



**ప్రజాపక్షం/అనంతగిరి:** రాష్ట్ర ప్రభుత్వ అసమర్థతతోనే రైతులకు ఇబ్బందులకు గురి చేస్తుందని బిజెపి నాయకులు, నల్లగొండ పార్లమెంటరీ కేంద్ర సంక్షేమ పథకాల పర్యవేక్షణ అధ్యక్షులు వంగవీటి శ్రీనివాస రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని గొండ్రియాల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల వ్యాప్తంగా బిజేపి బృందాలు వాయిలసింగారం, త్రిపురవరం, కొత్తగొల్‌తండా, అమీనాబాద్, గొండ్రియాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలలో సరైన సౌకర్యాలు లేకపోవడం, తేమ విషయంలో తేడా ఉందని, తాలు ఉన్నదని అనేక సాకులతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇదే ధాన్యాన్ని బహిరంగ మార్కెట్లో అదే మిల్లర్లు దిగుమతి చేసుకుని వెంటనే డబ్బులు చెల్లిస్తున్నారని అన్నారు. అకాల వర్షాల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తడిసిన ధాన్యంను వెంటనే ప్రభుత్వమే కొనుగోలు చేసి వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు ఎడ్లపల్లి వెంకటనర్సయ్య, మునగాల శ్రీనివాసరావు, యడ్లపల్లి రామారావు, ఎస్‌కె యాకుబ్, సైదులు, శివరావు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో 'ఎస్ఆర్' ప్రభంజనం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** తెలంగాణ ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో నల్లగొండ ఎస్ఆర్ బ్రాంచ్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి ప్రతిభ కనబర్చారు. సెకండియర్ ఎంపీసీ విభాగంలో టి. సాత్వికకు 992, ఎస్. నేహా 992, ఎం. స్ఫూర్తి 992, ఆశ శ్రీ 991, సాయి శిరీష 990, ఆర్. పూజిత 990, ఎం. భావన 990 మార్కులు సాధించారు. అదే విధంగా సీనియర్ బైపీసి విభాగంలో నీఖత్ తబస్సుమ్ కు 989, బి. పూజిత కు 988 మార్కులు పొందారు. జూనియర్ ఎంపీసి విభాగంలో పి. సాయి ప్రతాప్ 467, వై. జ్ఞానేశ్వర్ 466, కే. చందన 465, కే. రమ్య 465, జూనియర్ బైపిసి విభాగంలో ఎ. హారిక 433, ఎన్. సాయి కిరణ్ 432 మార్కులు సాధించి శభాష్ అనిపించుకున్నారు. ఈ సందర్భంగా నల్లగొండ బ్రాంచ్ జోనల్ ఇంచార్జి దోనాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సీనియర్ అధ్యాపకుల బోధన, క్రమశిక్షణ వల్లే ఉత్తమ ఫలితాలు సాధ్యం అయ్యాయని తెలిపారు. విద్యార్థులను ఎస్ఆర్ విద్యా సంస్థల చైర్మన్ ఎనగందుల వరదారెడ్డి, డైరెక్టర్ సంతోష్ రెడ్డి, సీఈఓ సురేందర్ రెడ్డి, నల్లగొండ ప్రిన్సిపాల్లు సతీష్ రెడ్డి, కమలాకర్, శ్రీనివాస్ రావు, అధ్యాపకులు





## ఉగ్రవాదులను కాల్చి చంపాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కాశ్మీర్ లోయలోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గంలో టూరిస్ట్‌లపై కాల్పులు జరిపిన ఉగ్రవాదులను పట్టుకోని కాల్చి చంపాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. బుధవారం ఆయన పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద ఐబీ అధికారి మనీష్‌తివారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ప్రకృతి అందాలను వీక్షించడానికి వచ్చిన పర్యాటకులపై ఉగ్రవాదులు సైనికుల దుస్తుల్లో వచ్చి హఠాత్తుగా దాడులకు పాల్పడడం పిరికి పందుల చర్య అని అన్నారు. ఉగ్రవాదుల విషయంలో కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని, దీనికి ప్రతీకారం తీర్చుకోవాల్సిందేనన్నారు. మృతుల కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్‌గౌడ్, మునుకుంట్ల సైదులు, శరత్, వంశీ, సందీప్, రాజు, జగన్, శ్రీనివాస్, వెంకటేష్, సతీష్, నరేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారం



**ప్రజాపక్షం/మునుగోడు:** ప్రతి గర్భిణీ స్త్రీపోషక విలువలతో కూడిన పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని సిడిపిఓ లావణ్య అన్నారు.బుధవారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణంలో 8 అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు అన్న ప్రసన్నాలు అక్షరాభ్యాసం కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గర్భిణీస్త్రీలు పౌష్టికి ఆహారం తీసుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శాంత కుమారి, ఏసిడిపిఓ వెంకటమ్మ, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు,అంగన్వాడీ టీచర్లు,ఆశాలు పాల్గొన్నారు.

## గ్రీన్‌బెల్ట్ సర్టిఫికెట్లు అందజేత

**ప్రజాపక్షం/బీబీనగర్ :** స్టాండర్డ్ షిటోర్యో ఇంటర్ నేషనల్ కరాటే డో ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే బెల్ట్ పోటీలలో ప్రతిభ కనబరిచిన మండల కేంద్రంలోని మాంటిస్సోరి గ్రూపు ఆఫ్ స్కూల్‌లో ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథులుగా కరాటే గ్రేడింగ్ పి.బాలరాజు, షేక్ పర్వేజ్‌లు చీఫ్ ఎగ్జామినర్‌గా వ్యవహరించి పోటీలలో పాల్గొన్న విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారికి గ్రీన్ బెల్ట్‌తో పాటు సర్టిఫికెట్లు అందజేశారు. పోటీల్లో పాల్గొన్న మాంటిస్సోరి విద్యార్థులు నెల్లుట్ల లిఖిత్, హెభా, నితీష్, ప్రణీత్, జశ్వంత్‌లను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లహరిచంద్ర అభినందించారు.



# ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్** : భారతీయ జనతా పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షులు రత్నపురమ్ బలరామ్ కాశ్మీర్లో పర్యాటకులపై జరిగిన ఉగ్ర దాడికి నిరసనగా వినాయక చౌరస్తా వద్ద ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం మాట్లాడుతూ నరేంద్ర మోడీ మూడవసారి అధికారంలోకి వచ్చాక ప్రశాంతంగా జీవిస్తున్న భారతదేశ ప్రజలపై కాశ్మీర్లో మరోసారి ఉగ్రవాదులు అమాయకులైనటువంటి హిందువులనే టార్గెట్ చేస్తూ పేరు అడిగిమరీ పాయింట్ బ్లాక్ రేంజ్లో కాల్చి చంపడం ఇది తీవ్రమైన రాక్షస చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జాయినపల్లి శ్యాంసుందర్, సుర్వి శ్రీనివాస్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, కోళ్ల బిక్షపతి, నీలం రమేష్, ఆకుతోట రామకృష్ణ, పట్నం కపిల్, ఉడుత భాస్కర్, నల్ల మాస వెంకటేష్, రత్నపురం శ్రీశైలం, రాళ్ల బండి కృష్ణచారి, ఎదగాని సంతోష్, నరసింహారావు 'రాము, కొల్లోజు సతీష్, దయ్యాల కుమారస్వామి, బట్టు క్రాంతి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/భువనగిరి** : ఉగ్రవాదాన్ని తీవ్రంగా ఖండించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. భారతీయ జనతా యువమోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ ఆధ్వర్యంలో చనిపోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని బోనగిరి నగరంలోని వినాయక చౌరస్తా నుండి జగదేవ్ పూర్ చౌరస్తా మీదుగా స్వామి వివేకానంద విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి ముఖ్య నాయకులు పాశం భాస్కర్, చంద మహేందర్, రత్నపురం బలరాం, మా దశరథ, యువమోర్చా నాయకులు కొలిచేరిమా మల్లికార్జున్, బూరుగు మణికంఠ గౌడ్, మంగు నరసింహారావు, బట్టు క్రాంతి, బొజ్జ శివ ప్రసాద్, ముత్యాల సాయి కుమార్, బోడ స్వామి తదితరులు పాల్గొన్నారు.



## షావలిన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియా సమ్మర్ క్యాంపు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ముఖ్యఅతిథి ది మాస్టర్ మైండ్స్ హై స్కూల్ వైస్ ప్రిన్సిపల్ క్రిస్టఫర్ చేతుల మీదుగా సమ్మర్ క్యాంప్ బ్రోచర్ ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో నిర్వహించే ఈ సమ్మర్ క్యాంప్ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సమ్మర్ క్యాంప్ నిర్వాహకులు,బ్లాక్ బెల్ట్ 7వ డాన్ నాంపల్లి కనకారావు మాట్లాడుతూ ఏప్రిల్ 24 2025 నుండి మే 31 2025 వరకు కరాటే, కిక్ బాక్సింగ్, నాన్ చాక్, జూడో పై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు.నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్ లో గల ది మాస్టర్ మైండ్స్ హై స్కూల్ లో ప్రతిరోజు ఉదయం 6:30 గంటల నుండి 7:30 గంటల వరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.పూర్తి వివరాలకు 98495 28349కు సంప్రదించచలని కోరారు.బ్రోచర్ ఆవిష్కరణలో స్కూల్ స్టాఫ్ పాల్గొన్నారు.




## ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ చేయించుకోవాలి

**ప్రజాపక్షం/వేములపల్లి:** పిఎంజెజెబివై, పిఎంఎస్బివై ఇన్సూరెన్స్ ప్రతి ఒక్కరు చేయించుకోవాలని సిఎఫ్ఎల్ కౌన్సిలర్ ఎం అనిల్ కుమార్ అన్నారు, మండలంలోని బుగ్గవాయిగూడెం గ్రామంలో బుధవారం స్పెషల్ అవేర్నెస్ క్యాంపు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో 62 మందికి ఇన్సూరెన్స్ చేయించారు.ప్రజలకు ఇన్సూరెన్స్ ప్రాధాన్యతను గురించి వివరించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సబిత, సిఎఫ్ఎల్ కౌన్సిలర్లు టి సైదులు,ఆర్.రమాదేవి తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యుత్తు కోతలు షూరు

**ప్రజాపక్షం/ఉండవెల్లి:** నిరంతర విద్యుత్ సరఫరా కోసం ప్రభుత్వం ఉన్నత అధికారులు కృషి చేస్తున్న మండల స్థాయి అధికారులు నిర్లక్ష్యం మూలంగా విద్యుత్తు కోతలు మొదలయ్యాయి. గత మూడు రోజుల నుంచి వాన గాలి ప్రభావంతో విద్యుత్తు కోతలతో పాటు అంతరాయాలు ఇబ్బందులు వినియోగదారులు ఎదుర్కొంటున్నారు. బుధవారం విద్యుత్తు సబ్ డివిజన్ పరిధిలో ఏడి నవీన్ బాబు ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిందిస్థాయి నుంచి మండల స్థాయి అధికారుల వరకు నిరంతరం పనిచేసే విద్యుత్ సరఫరా కోసం పాటు పడాలని కోరారు. రైతులు వినియోగదారులు విద్యుత్తు సమస్యలు ఎదుర్కొనకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తుముందుకు సాగాలని తెలిపారు. అల్లంపూర్ నియోజకవర్గం లోని సబ్ డివిజన్ పరిధిలోని ఏఈ లతో లైన్ మ్యాన్లతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అల్లంపూరు ఉండవెల్లి శాంతినగర్ తదితర మండలాలలోని తదితర మండలాలను అధికారులు పాల్గొన్నారు.



## గాలికుంటు నివారణ టీకాలు



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని పెద్దపడిశాల గ్రామంలో బుధవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయడం జరిగిందని, గ్రామంలో సుమారు 246 పశువులకు టీకాలను వేసినట్లు మండల పశువైద్యధికారి డా. యాకుబ్ తెలిపారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ పశువులలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ప్రతి రైతు ఈ ఉచిత టీకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్రలు గోవింద్, కృష్ణ, శ్రీను, సోమశేఖర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న రామన్న కల్యాణ కానుక

**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలో గత ఐదు సంవత్సరాలుగా ఆడబిడ్డ వివాహ్ సమయంలో మైనంపల్లి మాజీ ఎంపిటిసి కొర్ర గౌతమిరామ్సింగ్ నాయకుల తమ సొంతంగా 2016లను రామన్న కళ్యాణ కానుకగా దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ సూచనతో అందిస్తున్నారు. బుధవారం మైనంపల్లి బ్రిడ్జి తండాకు చెందిన వడిత్య పాండునాయక్ చిట్టిల కుమార్తె అనిత వివాహం అర్వపల్లికి చెందిన శివతో జరిగింది. ఈ వివాహ్ కార్యక్రమానికి హాజరైన వారు కానుకను అందజేశారు. పదివి కాలం అయిపోయిన కానుకను అందిస్తున్నందుకు గ్రామస్తులు, పలువురు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ వెంకట్, కాంగ్రెస్ నాయకులు సేవ్య, రత్తి, స్వామి, హరి, గోప్య, శ్రీను, బాలు, సక్కు, రవి తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ కార్యదర్శి అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/ధన్వాడ:** ధన్వాడ మండల కేంద్రంలో గ్రామ కంఠం భూములలో ఇండ్ల నిర్మాణానికి అక్రమంగా, అనుమతులు మంజూరు చేస్తూ కబ్జా దారులకు వంత పాడుతూ అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న ధన్వాడ గ్రామ పంచాయితీ కార్యదర్శి పై తక్షణమే విచారణ జరిపి సస్పెండ్ చేయాలని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొడిగెలి శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. గ్రామ కంఠం భూముల అనుమతుల కోసం అక్రమాలకు పాల్పడుతూ లక్షల్లో వసూళ్లు చేస్తున్నాడని ఆరోపించారు. ఫిర్యాదు చేసిన ప్రజల పట్ల ప్రవర్తిస్తూ, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. తక్షణమే విచారణ జరిపి సస్పెండ్ చేయాలని డిమాండు చేశారు.

## భువనగిరి రూరల్ ఎస్ఐ ఒక్క రోజులోనే బదిలీ

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి రూరల్ ఎస్సైగా కే.సుధాకర్ ఈనెల 20వ తేదీన బాధ్యతలు చేపట్టారు. వెంటనే 21న ఒకరోజు గడవకముందే మళ్ళీ వచ్చిన ప్లేస్కి బదిలీపై వెళ్లారు. భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్కు రావడం, మళ్లీ వెళ్లడంపై రాజకీయ వర్గాల్లో ఏమి జరిగిందని చర్చ కొనసాగుతుంది. కాగా ప్రస్తుతం రూరల్ సీఐ చంద్రబాబుకు భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్ బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం.

## ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం)** : మండల కేంద్రంలో ని సరస్వతి విద్యాలయంలో చదువుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన జంపాల లావణ్య (ఇద్దరు కుమారులు) విద్యార్థులకు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం దశరథ గౌడ్ రూ.20,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తొర విష్ణు, ప్రధానోపాధ్యాయులు పంజాల నరసయ్య గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ ఐలయ్య, పేరెంట్స్ కమిటీ చైర్మన్ బూడిద శేఖర్ గౌడ్, చెరుకు శ్రీను గౌడ్, ఉపాధ్యాయులు చెరుకు విష్ణు, యాసీన్, సుధాకర్, సంతోష, మాధవి తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/ఎర్రవల్లి:** బీచుపల్లి జరిగిన వివాహ వేడుకలకు అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే ఇటిక్యాల మండలం మాజీ ఎంపీపీ స్నేహ శ్రీధర్ రెడ్డి, సీనియర్ నాయకులు పరమేశ్వర్ రెడ్డి బీచుపల్లి గ్రామ పంచాయతీ సాగర్ ఫంక్షన్ హాల్ లో లక్ష్మసాని నాగరాజ్ గౌడ్ కుమారుడు తరుణ్ కుమార్ గౌడ్ శ్రీవాసవి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీచుపల్లి మాజీ సర్పంచ్ భర్త సుధాకర్ రెడ్డి, ధర్మారెడ్డి, నరసింహ రెడ్డి, ఎల్లారెడ్డి, తిమ్మారెడ్డి, బిసిరెడ్డి, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## వధూవరులకు ఆశీర్వాదం



**ప్రజాపక్షం/డిండి;** డిండి మండలంలోని చెరుకుపల్లి ఫంక్షన్ హాల్లో బుధవారం జరిగిన పడమటిపల్లి, తొక్లాపూర్ గ్రామాలకు చెందిన సిపిఐ పార్టీ కార్యకర్తల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధువరులైన రాజు, శ్రీలక్ష్మీ దంపతులను సిపిఐరాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పల్లా రంగారెడ్డి, కాటం గోవర్ధన్రెడ్డి, యాదయ్య, ఆంజనేయులు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లతోనే ఇంటికి పరిపూర్ణత

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**





**ప్రజాపక్షం/ మధిర :** ప్రేమానురాగాలకు ప్రతీకైన అమ్మాయి పుడితే ఇంటికి పరిపూర్ణత వస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. ఆడపిల్లలు జన్మించిన తల్లిదండ్రులు భారంగా కాకుండా వరంలా భావించాలని, ఆడపిల్ల పుట్టడం అదృష్టమని తెలిపారు. మధిర మండలం దెందుకూరుగ్రామంలో బుధవారం జరిగిన మా పాప మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. దెందుకూరు గ్రామంలోని షేక్. సుహానా షమీర్ దంపతులకు 29మార్చి 2025న రెండవ ఆడపిల్ల జన్మించిన విషయం తెలిసి వారి ఇంటి వద్ద తల్లిదండ్రులతో పాటు కుటుంబసభ్యులను కలిసి స్విట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన ఆలోచనల్లో మార్పు వస్తే ఇంట్లో పుట్టిన ఆడ పిల్లలను మగ పిల్లలతో సమానంగా చూడటం జరుగుతుందని అన్నారు. ఆడ పిల్లలకు మంచి విద్య, వారి అభివృద్ధికి ప్రోత్సాహం అందచేయాలని తెలిపారు. జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి ఆ తల్లిదండ్రులకు, కుటుంబసభ్యులకు శుభాకాంక్షలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షే మ అధికారి కె. రాంగోపాల్‌రెడ్డి, బిందు, సిడిపిఓ బాలత్రిపుర సుందరి, డ్రిస్టిక్ మిషన్ కో ఆర్డినేటర్ సమ్రిన్, తహశీల్దార్ రాంబాబు, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, మండల పంచాయతీ అధికారి టివిఎల్ఎన్ శాస్త్రి, కార్యదర్శి బండి నాగేంద్రబాబు, అంగ న్వాడీలు, గ్రామదీపికలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# చరిత్రలో నిలిచిపోయే విధంగా రజతోత్సవసభ

**-కెసిఆర్ పాలనే రావాలంటున్న ప్రజలు**
**-పెద్ద ఎత్తున తరలిరావాలి**
**-మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్**



**ప్రజాపక్షం/వైరా:** ఈ నెల27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే టిఆర్ఎస్ రజతోత్సవ సభ చరిత్రలో నిలిచిపోతుందని ఈ సభకు గ్రామగ్రామాన నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావడానికి సిద్ధంగా ఉన్నారని వైరా నియోజకవర్గ టిఆర్ఎస్ ఇంచార్జి మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ అన్నారు. బుధవారం వైరాలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న బానోతు మదన్‌లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ కెసిఆర్ పాలనే రావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఏ గ్రామానికి వెళ్లిన కెసిఆర్ అని ప్రజలు తపిస్తున్నారని అన్నారు. ఏప్రిల్27న ఉదయం 10గంటలకు గ్రామంలో టిఆర్ఎస్‌జెండా ఎగరవేయాలని ఆయన అన్నారు. ఇప్పటికే పెద్ద ఎత్తున బిఆర్ఎస్ సభ ఏర్పాట్లు జరుగుతన్నాయని, సభకు స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు వచ్చి వారి వంతు సహకారంగా విరాళాలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి, దిశా మాజీ సభ్యులు కట్టా కృష్ణార్జున్ రావు, కొత్తా వెంకటేశ్వరరావు, మాదినేని ప్రసాద్, దొంతబోయిన వెంకటేశ్వర్లు, తన్నీరు కిషోర్, పారుపల్లి నాగం, కామినేని శ్రీనివాసరావు, ఆదూరి ప్రేమ్‌కుమార్, అయినాల కనకరత్నం, గుజ్జర్లపూడి దేవరాజు, షేక్ సైదదా, ఓంకార్, తోటకూర వీరబాబు యాదవ్ పాల్గొన్నారు.

# పాఠశాలలకు అనేక మౌలిక సదుపాయాలు అందించాలి

**ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ**







**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలంలో అనేక ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులకు కావాల్సిన మౌళిక సదుపాయాలను వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అందించామని ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీ కృష్ణ పేర్కొన్నారు. వైరాలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి ఫిషరీస్ కాలనీలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రూ.12వేలు విలువైన మైక్‌సెట్‌ను బుధవారం పాఠశాలకు అందించారు. జివిస్టీ కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు చొరవతో ఆర్థిక సహాయంతో పాఠశాలకు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ వైరా మండలంలో మౌళిక సదుపాయాలను ధాతల ద్వారా క్లబ్ ద్వారా అందిచంఆమని తెలిపారు. మండలంలో పాఠశాలలకు పర్మినెంట్ ప్రాజెక్టులుగా బోర్లను అదేవిధంగా మండలంలో అనేక పాఠశాలలకు డిజిటల్ టివిలను అందించామని తెలిపారు. పాఠశాలలకు బెంచీలు, టాయిలెట్స్ రూమ్స్ ఆట వస్తువులు అంగన్‌వాడీ కేంద్రాలకు బీరువాలు పిల్లలకి డ్రస్సులు వంట సామాగ్రిని అందించామని తెలిపారు. బ్రాహ్మణపలి అగ్రహారంలో స్థానికుల చొరవతో రూ.50వేలు విలువైన మంచినీటి బోర్‌లను పర్మినెంట్ ప్రాజెక్ట్‌గా చేపట్టామని తెలిపారు. పాఠశాల పిల్లలను ఉద్దేశించి మాట్లాడారు. ఉపాధ్యాయులతోనే నవ సమాజ నిర్మాణం సిద్ధిస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులు భావిభారత పౌరులను తీర్చిదిద్దుతూ నవ సమాజ నిర్మాణంలో భాగస్వాములు అవుతున్నారని విద్యార్థులను ఉన్నత శిఖరాలను అధిరోహించేలా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న కృషి అజరామరంగా నిలిచిపోతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెలిశెట్టి నర్సింహారావు అతిధులను ఘనంగా సన్మానించి మాట్లాడుతూ వైరా లయన్స్‌క్లబ్ చేపడుతున్న అనేక కార్యక్రమాలను ఈ సందర్భంగా గుర్తుచేస్తూ కొనియాడారు. వైరాలో లయన్స్ కంటి హాస్పిటల్ ద్వారా అనేక మంది పేదలకు నిరుపేదలకు కంటిచూపులు ప్రసాదించిన ఘనత వైరా లయన్స్‌క్లబ్‌కు దక్కిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ లదపాటి ప్రభాకర్ రావు, జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్‌రావు, జిల్లా కమిటీ సభ్యులు ఏడునూతల బుచ్చిరామారావు, ఏఏపిసి చైర్మన్ రజిని, అంగన్‌వాడీ ఫాతిమా, ఉపాధ్యాయులు, బి.రామకృష్ణ, పోటు మధుసూదన్‌రావు, పాఠశాల సిబ్బంది, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# పెహల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తున్నాం..

**-ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** పెహల్గాంలో పౌరసమాజంపై ఉగ్రవాదుల దాడి అమానుశమని, ఈ దాడిని, హత్యాకాండను కండిస్తున్నామని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సబీర్ పాషా అన్నారు. పెహెల్గం ఉగ్రదాడిపై వారు స్పందిస్తూ ఈ విధమైన దాడులు హత్యాకాండ, హింసాత్మక ఘటనలు చోటు చేసుకోవటం బాధాకరమని, దీనిపై కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిం ఉంచాలని, ఉగ్రవాదాన్ని తుద ముట్టించి ప్రజలకు మనోధైర్యాన్ని కల్పించాలని కోరారు. ఉగ్రము మూలాలను అంతం చేస్తేనే దేశానికి దేశ పౌరులకు రక్షణ ఉంటుందని పేర్కొన్నారు. దేశ ప్రజల ప్రాణబద్రతకు మరింత కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. అమాయక ప్రజలను చంపడం ద్వారా ఉగ్రవాదులు సాధించేది ఏంటని ప్రశ్నించారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి వారు సంతాపం ప్రకటించారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# నేటి నుంచి మామిడి రైతు బజార్

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని రోటరీ నగర్ వీధి వ్యాపారుల ప్రాంగణంలో నేటి నుంచి (గురువారం) సహజ సిద్ధంగా పండించిన మామిడి పండ్ల విక్రయ కేంద్రం మామిడి రైతు బజార్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ఎంవి మధుసూదన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశాల ప్రకారం రోటరీ నగర్‌లోని వీధి వ్యాపారుల ప్రాంగణంలో సహజ సిద్ధంగా పండించే మామిడి పండ్ల రైతుల కోసం విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ మామిడి రైతు బజార్ నందు రైతులు నేరుగా తమ మామిడి పండ్లను విక్రయించుకోవచ్చునని ఆయన తెలిపారు. నగరవాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మామిడి రైతులను ప్రోత్సహించాలని కోరారు.

# ఇందిరా డెరీతో మహిళల అభివృద్ధి





**ప్రజాపక్షం/ మధిర రూరల్ :** ఇందిరా మహిళా డైరీ ద్వారా ఎస్ఎస్‌జి మహిళా సంఘ సభ్యులు దినదినాభివృద్ధి చెందాలని అడిషన్ ఆర్‌డిఓ నూరుద్దీన్ తెలిపారు. దెందుకూరు గ్రామంలో స్కూల్ నందు బుధవారం ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా డైరీ పాడిగేదెలపై అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఇందిరా డైరీ పథకంలో సభ్యత్వం వాటా ధనం చెల్లించిన ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, ఓసి సభ్యులందరికి సబ్సిడి ద్వారా పాడిగేదెలు ఇప్పించి తద్వారా పాలను అమ్ముకుని వారి కుటుంబాలు అభివృద్ధి చెందాలని లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం మధిర నియోజకవర్గంలో డిప్యూటీసిఎం మల్లు భట్టివిక్రమార్క ప్రత్యేకమైన దృష్టి సారించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు ప్రభుత్వం నుండి రెండు పాడిగేదెలు ఇవ్వటం జరుగుతోందని, ఒక్కొక్క యూనిట్ విలువ రూ.2లక్షలు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ప్రతి మహిళా లక్షాధికారులు కావాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరా మహిళా డైరీ ఎపిఎం జంగం లక్ష్మణరావు, మధిర మండల ఎపిఎం మామిళ్ళ శ్రీనివాసరావు, ఇందిరా మహిళా డైరీ అధ్యక్షురాలు కంటిపూడి అన్నపూర్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు, గ్రామపెద్దలు, సెర్ప్ సిబ్బంది, సిసిలు, మహిళలు పాల్గొన్నారు.

# కొండవనమాలలో కంఠమహేశ్వరి విగ్రహ ప్రతిష్ఠ





**ప్రజాపక్షం/కొణిజర్ల :** మండల పరిదిలోని కొండవనమాలలో బాలాజీ ఎస్టేట్ అదినేత వత్సవాయి రవి ఆధ్వర్యంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవం అయిన కంఠమహేశ్వరుడి విగ్రహప్రతిష్ట కార్యక్రమం బుధవారం జరిగింది. వేద పండితులు మంత్రోచ్ఛారణలతో విగ్రహప్రతిష్ట జరిగింది. ఉదయాన్నే భక్తులు విగ్రహప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సర్థార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ప్రారంబించారు. ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని రాందాస్ నాయక్ ప్రారంబించారు. కొండవనమాలతో పాటు చట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు విగ్రహప్రతిష్ట కార్యక్రమాన్ని తిలకించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. ఈసందర్భంగా వైరా ఎమ్మెల్యే మాట్లాడుతు సబ్బండ వర్గాలను ఏకం చేసి రాజ్యాధికారాన్ని చేపట్టిన మహామనిషి సర్థార్ సర్వాయి పాపన్న అన్నారు. ఆయన ఆనాడే బడుగు బలహీన వర్గాలను ఒక్క తాటిపైకి తెచ్చి తనకంటు సొంత సైన్యాన్ని ఏర్పాటు చేసుకున్నాడని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కొణిజర్ల మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు, బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, దయాకర్‌రెడ్డి, అమరగాని వెంకన్న గౌడ్, డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, డాక్టర్ కేసగాని రాజశేఖర్‌రెడ్డి, గుడిద శ్రీనివాసరావు గౌడ్, దుర్గా ప్రసాద్‌గౌడ్, బెల్లంకొండ శరత్ గౌడ్, కుక్కల నాగేశ్వరరావు గౌడ్, గ్రామ గౌడ కుల పెద్దలు వత్సవాయి పుల్లయ్య, పొలగాని సుధాకర్, మరీదు నాగేశ్వరరావు, పొలగాని లక్ష్మీనారాయణ, బొజ్జగాని రమేష్ యాదవ్, సంఘం పెద్దలు పెద్ద గొల్ల జానబోయిన మల్లయ్య, గోసు సాయిబాబాబు, బొరిగల పుల్లయ్య, సింగాల కృష్ణ, బాలాజీ ఎస్టేట్ కార్యాలయం ఇన్‌చార్జ్ పోగుల రవికుమార్, కార్యాలయపు సిబ్బంది, మార్కెటింగ్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మేడే ఉత్సవాలను ఘనంగా జరపాలి




ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహిం చాలని సిపిఐ నగర కార్యదర్శి ఎస్‌కె జానిమియా తెలిపారు. బుధవారం వన్‌టౌన్ ఏరియా 19వ డివిజన్‌లో శాఖ కార్యదర్శుల ముఖ్య కార్యక ర్తల సమావేశం వన్‌టౌన్ కార్యదర్శి వై. యాకూబ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్‌కె జానిమియా మాట్లా డుతూ మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని వాడ వాడలా ఎర్ర జెండా రెపరెపలాడాలన్నారు. వందేళ్ల చరిత్ర కలిగిన భారత కమ్యూ నిస్టు పార్టీ అనేక పోరాటాలు, త్యాగాలు చేసి ప్రజలకు అనేక హక్కులు సాధించిపెట్టిందన్నారు. దేశ సమైక్యత, సమగ్రత కోసం అనేక పోరా టాలు నిర్వహించిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉందన్నారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కార్పొరేట్ వర్గాలకు దేశంలోని వనరులు, సంపదను కట్టబెడుతుందన్నారు. ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటు చేతుల్లో పెడుతుందన్నారు. నిరుద్యోగం పెరుగుతున్న , ధరలు పెరుగుతున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా ప్రజలపై భారాలు మోపుతుందన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దా నాలను విస్మరించి పాలన సాగిస్తున్నారన్నారు. పాలకులు అనుసరి స్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి ప్రజలను చైతన్య వంతం చేయడం ద్వారా బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మించి పాలకుల విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి పగడాల మల్లేష్, నాయకులు మాడుగుల నాగేశ్వర రావు, మాలకొండయ్య, డివిజన్ కార్యదర్శులు మెంటెం రవి, కారం సామెలు, భూపాల్‌రెడ్డి, ముత్తారపు రవి, కృష్ణ, వన్‌టౌన్ ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ కార్యదర్శి నాగమణి, సరోజినమ్మ, నాగేశ్వరరావు, శ్రీనివాస రావు, వెంకటరమణ, రవి, సాధు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు తోటమల్ల సురేష్‌కు ఆహ్వానం



ప్రజాపక్షం/భద్రాచలం : పట్టణానికి చెందిన ఫిజికల్ సైన్స్ ఉపా ధ్యాయుడు తోటమల్ల సురేష్ బాబు కు ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు రావాలంటూ ఆహ్వానం అందింది. ఐఎస్ఓ గుర్తింపు పొందిన శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో మే 10,11 తేదీల్లో ఏపిలో ఏలూరులో నిర్వహించనున్న ప్రపంచ సాహితి సంబరాల్లో పాల్గొనా లని అంతర్జాతీయ చైర్మన్, ఏపి ఉగాది పురస్కార్ అవార్డ్ గ్రహీత డా.కత్తిమండ ప్రతాప్, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి,జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి, భూషణం, జాతీయ ప్రధాన కార్యదర్శి డా.టి పార్థసారధిలు ఈ మేరకు ఆహ్వాన పత్రం పంపించారు. సాహితీ పట్టాభిషేక ఉత్సవములు, ప్రపంచ కవితోత్సవం, సాహిత్య సద స్సులు, కళాప్రదర్శనలు, పుస్తకావిష్కరణలు ఉటాయని, ఈ కార్యక్రమం ప్రపంచ రికార్డులు కైవసం చేసుకోనున్నాయని నిర్వాహకులు తెలిపారు. చర్ల మండల పరిధిలోని తేగడ హైస్కూ ల్‌లో ఫిజిక్స్ టీచర్‌గా పనిచేస్తూ ఇప్పటికే పలు రంగాల్లో అనేక అవార్డులు సొంతం చేసుకున్న సురేష్‌బాబుకు ఆహ్వానం రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ సదస్సులో పాల్గొని తన కవితా గళాన్ని వినిపిస్తానని, తనకు ఆహ్వానం పంపిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు, నోటు పుస్తకాల అందజేత



ప్రజాపక్షం/సుజాతనగర్: విద్యార్థులు వేసవి సెలవులను సద్విని యోగం చేసుకోవాలి అని నిమ్మలగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ తెలిపారు. బుధవారం మండలంలోని నిమ్మలగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశా లలో ప్రోగ్రెస్ కార్డులు నోటిఫికేషన్ అందిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి తాపం తీవ్రంగా ఉన్నదని, పిల్లలను ఎండలో బయటికి పంపకుండా నీడ పట్టునే ఉంచాలని, ఎండాకాలంలో ఆరో గ్యాన్ని కాపాడుకోవాలని, సమయమును దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని,అదేవిధంగా ఆంగ్లము తెలుగు గణిత ములలో మెలకువలను నేర్చుకోవాలని, కేవలం సాయంత్రం పూట మాత్రమే నీడ పట్టున ఆడుకునే ఆటలు మాత్రమే ఆడుకోవాలని, తల్లి దండ్రులు అందరూ ఈ విధంగా పిల్లలనుఅటు ఎండ బారి నుండి సంర క్షించడమే కాకుండా, ఇటు సమయం సద్వినియోగపరచుకున్నట్లుగా వారి చదువు విషయంలో కూడా, అటు భద్రతను ఇటు బాధ్యతను వహించాలని, ఐదు సంవత్సరాలు నిండిన బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి చదివించాలని, ప్రభుత్వ బడులలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న సౌకర్యాలు అన్నిటినీ సద్వినియోగం చేసు కోవాలని తెలిపారు. ఆఖరి రోజు పని దినాన నిమ్మల గూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో, పాఠశాల తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావే శాన్ని ఏర్పాటు చేయించి, విద్యార్థుల ప్రగతి నివేదికను తల్లిదండ్రులకు తెలియపరచి, ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు.ఈ సంవత్సరం నుండి ప్రభుత్వం నూతనంగా అందజేస్తున్న ఉచిత నోటు పుస్తకాలను విద్యా ర్థులందరికీ పంపిణీ చేశారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శ్రీమతి శాంత కుమారి, పాఠశాల సిబ్బంది రజిత, లావణ్య, నరేష్, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

ప్రజాపక్షం/కొణిజర్ల : ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని టిఎస్‌యుటిఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శి సిహెచ్ వీరాస్వామి, ఎం ప్రసాదరావు అన్నారు. ఈనెల 25న తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో సాయంత్రం 4 గంటలకు నూతన కలెక్టరేట్ నుంచి టిఎన్‌జీఓస్ ఫంక్షన్ హాల్ వరకు బైక్ ర్యాలీ 6 గంటలనుంచి ఫంక్షన్ హాల్ నందదు ఉద్యోగుల నిర్వహించే సదస్సును జయప్రదం చేయాలని పేర్కొన్నారు. జిల్లా ఉద్యోగుల ఐక్యతను చాటాలని అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న 5 డిఏలను విడుదల చేయాలని జూలై 2023 నుంచి పీఆర్సీ చెల్లించాలని, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మినిమం బేసిక్ ఇవ్వాలని, ఉద్యోగభద్రత కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ నాయకులు శ్రీనివాసరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 25 నుంచి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు





ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎ ఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర ఐదవ మహాసభలు ఈనెల 25 నుంచి 27 వరకు భద్రాచలంలో జరుగుతాయని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి నాగ రాజు తెలిపారు. బుధవారం సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, ఖమ్మంజిల్లా కార్యదర్శి ప్రవీణ్ , జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ లు మాట్లాడుతూ 2002 తర్వాత ఖమ్మంలో రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని, తెలంగాణ ఏర్ప డిన తర్వాత తొలిసారి జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర మహాసభలకు 33 జిల్లాల నుంచి, 10 రాష్ట్ర యూనివర్సిటీలు, ఆరు సెంట్రల్ యూనివర్సిటీల నుంచి 600 మంది విద్యార్థి ప్రతినిధులు ఈ మహాసభల్లో పాల్గొంటారని తెలిపారు. 25న ఉదయం 11 గంటలకు జెడ్పి సెంటర్ నుంచి ప్రదర్శన ప్రారంభమవుతుందని అనంతరం భక్తరామదాసు కళాక్షేత్రంలో బహిరంగ సభ జరుగు తుందన్నారు. ఈ సభలో ఎస్ఎఫ్ఐ ఆలిండియా అధ్యక్షులు విపి సాను, సినీ నటుడు మాదాల రవి, ఆహ్వాన సంఘం చైర్మన్ మువ్వా శ్రీనివాసరావు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు ఆర్ ఎల్ మూర్తి, టి. నాగరాజు పాల్గొంటారన్నారు. ఈ మహాసభలలో విద్యారంగ సమస్యలు, అభి వృద్ధికి భవిష్యత్తు పోరాటాలకు సంబంధించి పలు తీర్మానాలు చేయనున్నట్లు వారు తెలిపారు. బహిరంగ సభ, ప్రదర్శనకు ఖమ్మంజిల్లా విద్యార్థి లోకం కదిలివచ్చి జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వినోద్, లోకేష్, త్రినాథ్, సుశాంత్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయండి



ప్రజాపక్షం/ మధిర : ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తి క్రాస్ రోడ్డు వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే రజతోత్సవ భారీ బహి రంగ సభను జయప్రదం చేయాలని మాజీ జెడ్పి చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి లింగాల కమల్‌రాజు పిలుపునిచ్చారు. మధిర మండలం రాయపట్నం గ్రామంలో బుధవారం జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలోనే తెలంగాణ అభివృద్ధి జరిగిందని, మోసపూరితంగా అమలు కాని వాగ్దానాలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎప్పుడు ఎన్నికలు జరిగినా ప్రజలు బిఆర్ఎస్‌ను గెలిపించటానికి సిద్ధంగా ఉన్నారని జోస్యం చెప్పారు. బిఆ ర్ఎస్ అధినేత, మాజీ సిఎం కేసిఆర్ సారథ్యంలో జరిగే బిఆర్ఎస్ రజ తోత్సవ బహిరంగ సభకు అధికసంఖ్యలో పార్టీ నాయకులు, కార్యక ర్తలు, అభిమానులు, ప్రజలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వర రావు, నాయకులు చావా వేణు, తిమోతి, గోపి తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సుల పరిశీలన



ప్రజాపక్షం/నేలకొండపల్లి : మండలంలోని బుద్దారం, గువ్వల గూడెం గ్రామాలలో బుధవారం జరిగిన రెవెన్యూ సదస్సులను జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, నోడల్ అధికారి యం.రాజేశ్వరి తనిఖీ చేశారు. దరఖాస్తుల స్వీకరణ, దర ఖాస్తుల నమోదు ను పరిశీలిం చారు. రైతుల వద్ద కు వెళ్లి వారి ఏ సమస్యల పై దరఖాస్తులు అందిస్తు న్నారో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ సమస్యల పరిష్కారం కొరకు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులలో గువ్వలగూడెం లో 63, బుద్దారం గ్రామంలో 69 దరఖా స్తులు అందాయి. ఈ కార్యక్రమలో తహశీల్దార్ లు వి.వెంకటేశ్వర్లు, తస్లీమ్మస్సేన్, డిప్యూటీ తహ శీల్దార్ ఇమ్రాన్, మండల రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ ఆలస్యం మధుసూదన్ రావు, అల్లం రవి, వ్యవ సాయ విస్తీరణాధికారి శిరీష తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షల ఫలితాల్లో 'సింగరేణి' విజయ దుందుభి



ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ : ఇంటర్ విద్యార్థిని హాసిని 992 మార్కు లతో సరికొత్త రికార్డు రాష్ట్ర ఉత్తీర్ణత శాతం కన్నా ఉత్తమ ఫలితాలు అభి నందనలు తెలిపిన సింగరేణి చైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరాం మంగళ వారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో కొత్తగూడెం లోని సింగరేణి మహిళా జూనియర్ కళాశాల విజయ దుందుభి మోగిం చింది. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో రాష్ట్ర ఉత్తీర్ణత శాతం 71.37 కాగా ఈ కళాశాల 81 శాతం సాధించింది. అలాగే ఇంటర్ ప్రథమ సంవత్సరం రాష్ట్ర ఉత్తీర్ణత శాతం 66.89 కాగా ఈ కళాశాల 73.07 సాధించి తన ప్రతిభను చాటింది. ఇంటర్ ద్వితీయ లో కళాశాల విద్యా ర్థిని హాసిని 1000 మార్కులకు 992 మార్కులు సాధించి కళాశాలలో సరికొత్త రికార్డు నెలకొల్పడంతో పాటు రాష్ట్రస్థాయి ర్యాంకర్ గా నిలి చింది. అలాగే జూనియర్ హెచ్.ఈ.సి. విద్యార్థిని షేక్ ఆయిషా ఫర్హాత్ 500 మార్కులకు 489 సాధించి రాష్ట్రస్థాయిలో నిలబడింది. జూని యర్ ఎం.ఈ.సి. విద్యార్థిని సోనాలి బజాజ్ 487 మార్కులతో రాష్ట్ర స్థాయి టాపర్ లలో ఒకరుగా నిలిచింది. బైపి.సి నుండి ఐశ్వర్య 431/440, ఎం.పీ.సీ. నుండి జె.రేణుశ్రీ 460/470, సి.ఇ.సి. నుండి షేక్ నస్రీన్ సుల్తానా 459/500 సాధించి అగ్రభాగాన నిలిచారు.

**చైర్మన్ అభినందనలు...**

సింగరేణి మహిళా జూనియర్ కళాశాల రాష్ట్రస్థాయి సగటు ఉత్తీర్ణత కన్నా ఎక్కువ ఉత్తీర్ణత సాధించడమే కాక పలువురు విద్యార్థులు అత్యు త్తమ మార్కులు సాధించడంపై సింగరేణి సంస్థ చైర్మన్ ఎండీ ఎన్.బల రామ్ తన హర్షం ప్రకటిస్తూ అభినందనలు తెలిపారు. ఇదే విధంగా ఇకపై కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. సంస్థ చైర్మన్ ఇచ్చిన స్ఫూర్తితో, సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్య క్షులు డైరెక్టర్ పి.పి.పా కే.వెంకటేశ్వర్లు సహకారంతో కళాశాల బోధన సిబ్బంది, విద్యార్థుల కృషి ఫలితంగా ఉత్తమ ఫలితాలు సాధించామని ఇకపై కూడా మెరుగైన ఫలితాలు సాధిస్తామని సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్ తెలియజేశారు.